అడల్ట్స్ ఓన్లీ కథ

# ఈడు జోడు

## భీమవరపు పురుషోత్తం

హిల్‌స్టేషన్. చలి. బాల్కనీ నుండి చూస్తే దివినుండి భువిని చూస్తున్నట్టు అలౌకికానందం. మధురిమ నైట్‌డ్రస్‌లో అరచేతులు చెక్కిళ్లపై వెచ్చగా నొక్కుకుంటూ పారవశ్యంతో చూస్తూ, గడచిన రాత్రి అమృతం తాగి, సుఖాల పరిమళాల్లో నిదురించిన అనుభూతుల్ని స్మరించుకుంటోంది మైమరపుతో.

కాలం ఆగిపోతే బావుండు అనుకుంటూండగా మనోరంజన్ వెనగ్గా వచ్చి చుట్టుకున్నాడు మళ్లీ రసానుభూతుల సూర్యోదయం ఆరంభమైంది.

''ఏయ్! ఏంటా చిలిపితనం'' అర మోడ్పు కళ్ళతో కరిగిపోతూనే గద్దించింది.


''ఇంత అందాలు ఎన్నాళ్ళు దాచావు. బరువెక్కి బోర్‌కొట్టలేదా?'' నిర్జన ప్రకృతి సొగసుల్లో తమకాలు రెట్టింపవుతోంటే, అలసిన వంపుసొంపుల్ని పరామర్శిస్తూ అన్నాడు.

''అబ్బ! ఛీ..చాలు ఎవరైనా చూస్తారేమో. మీరెప్పుడూ ఇంతే! వదలండి'' వదిలించుకొని బెడ్‌రూంలోకి పరుగెత్తింది. టూరిస్టు గెస్ట్‌హౌస్‌లు మబ్బుతున కల్లా పర్చుకొని ఉన్నాయి పర్వత సానువుల్లో. ఎవరూ లేవలేదేమో ఇంకా అలికిడి లేదు.

''మధూ!'' వచ్చి పక్కన వాలి సరసాల దాడి సాగించాడు. అందాలు చిత్తయి 'మావల్ల కాదు బాబో' అని చేతులెత్తేసాయి. వెచ్చని బెడ్ అసలైన అంకానికి రండంటూ ఊగిసలాటతో ఆయత్తమైంది.

ప్రమాదాన్ని పసిగట్టి ''కాఫీకి ఆర్డరిస్తాను'' అంటూ నవ్వుతూ ఫోన్‌వైపు లేవబోయిన ముద్దను నడుంపట్టుతో గేలం వేసి బెడ్‌చేర్చి హోరాహోరీ మదన సంగ్రామంలో తనివితీరా ఓడించి ఓడిపోయాడు.

ఉచ్ఛ్వాస నిశ్వాసాలు శాంతించాక.. ఆమె నిదురలేని కన్రెప్పలు మోహంతో సోలిపోతూండగా అతడి ఎదపై వాలి ''ఈ మధుర క్షణాలు బయట మంచులా ఇలాగే ఫ్రీజ్ అయితే ఎంత బావుండును రంజన్'' అంటూ పలవరింపుతో అంటోంది.



''నా మనసూ అదే అంటోంది. రెండు 'నో'లు ఒక 'యస్'గా ఇంత గట్టి బంధం కలుపుకొంటాయని మన పెళ్ళి రుజువు చేసింది'' అని ఎదనిండుగా హత్తుకొని మార్దవంగా చెప్పాడు.

హనీమూన్ రుచులు ఆస్వాదిస్తూ అతడి హృదిపై తృప్తిగా మూసుకొన్న ఆమె కన్నుల్లో.. మధ్యలో నేనున్నానంటూ గతం దూరింది.

★ ★ ★

''మీ పేరు?''

''మనోరంజన్''

''మ..నో..రంజన్'' ఫీడ్ చేసుకుంటూ పోతోంది.

''వయసు''

''ట్వంటీ నైన్''

కళ్ళెత్తి చూసింది.

ఆ పదునుకి కలవరపడి ''ఆ ..ఇంకా పైనే ఉండొచ్చులెండి!'' అన్నాడు.

''పైనంటే ఎంత?''

''మీరే అంచనావేసి రాసేయండి పర్వాలేదు. నాకంతగా గుర్తురావటం లేదు'' అన్నాడు దాటవేతగా. ఒకవేళ పెంచితే మరీ అంత ఎక్కువ పెంచదు అన్న ధీమాతో.

''థర్టీఫోర్'' టైపు చేసింది.

అదిరిపడ్డాడు. 'వామ్మో! గట్టిదే పట్టేసింది' అనుకున్నాడు. ''హిహి'' నవ్వాడు మనసులో తిట్టుకుంటూ.

రాగమాలిక మ్యారేజి లింక్స్ ఆఫీసు ఆకర్షణీయంగా ఉంది. వివరాలు రాసుకుంటున్న చీఫ్ కన్సల్టెంటు కూడా. రెండు టూ టన్ స్ప్లిట్ ఏసీలు

నిశ్శబ్దంగా తమ పనిచేసుకుంటూ పోతున్నాయి. ఇద్దరు అసిస్టెంట్లు మౌనంగా వర్క్ చేసుకుంటున్నారు. చల్లగా వుంది.

భార్యగా ఏ టైపు అమ్మాయి కావాలో అతడు నింపిన ఫాం చదివి, ఆమె కింది పెదవి స్థానభ్రంశం చెందింది. లిప్‌స్టిక్ అప్పుడు మెరిసింది పైన సీలింగ్ లోంచి లైటుపడి.

ఈలోగా మనోరంజన్ చూపులు గోడపై ఎయిట్‌సెట్ ప్రింట్‌లో మెరిసిపోతున్న యాడ్‌పై అతుక్కున్నాయి. అది మ్యారేజ్ బ్యూరోవాళ్ళే తయారుచేయించారు.

యావరేజ్‌గా ఉన్న అమ్మాయి భుజాల చుట్టూ క్లోజ్‌గా చేయి వేసిన సాదా సీదా యువకుడు.. ఇద్దరూ త్రుళ్ళుతున్నారు. కిందో కొటేషన్ 'వెన్ దెరీజ్ ఎ లవ్ - దేరీజ్ నో నీడ్ ఫర్ బ్యూటీ'

అతడి హావభావాలు మారటం గమనించినామె, చేప నీళ్ళలోంచి ఎగిరి దూకినట్టు కొటేషన్ పైకి, అతడిపైకి కళ్ళు తిప్పి విషయం గ్రహించింది. తనలా ఏంజల్‌లాంటి పార్టనర్ కావాలని కోరేవాళ్ళకోసమే వాళ్ళు యాడ్ వేశారని అనుమానం తగిలి గిల్టీగా చూసాడు. ఆమె మనసులో నవ్వుకొని కంప్యూటర్ స్క్రీన్‌పై దృష్టి సారించి పనిలో మునిగిపోయింది.

జర్దోసీ వర్క్ చేసిన ఆమె వక్షంపై అతడి చూపులు పడ్డాయి. లోనెక్‌లోంచి పాపికొండలు కనిపిస్తున్నాయి. ఆమె బుగ్గలపై ఆటోమేటిగ్గా లేత ఎరుపు ప్రత్యక్షమవటం గమనించి చూపులు సర్దుకు కూర్చున్నాడు.

నేమ్ ప్లేట్‌లో చూస్తే మిసెస్ రితికా ఘోష్ అనుంది. 'ఇంత అందగత్తెకు పెళ్ళయిపోయిందే' అని నిరాశపడ్డాడు. అతడు మిగతా వివరాలు చెబుతూంటే ఆమె టకటకా ఫీడ్ చేసేసింది.

''మీరు 'సన్‌రేస్' రీజనల్ మేనేజరా!'' అంది ఆశ్చర్యంగా.

''అవును ఏం?''

ఆమె నవ్వి ''చాలామంచి పొజిషన్లో ఉన్నారు. ఇంత వరకూ పెళ్ళి చేసుకోపోవడానికి కారణం తెల్సుకోవచ్చా?'' అంది.

''తగిన అమ్మాయి దొరక్క'' అన్నాడు ఆమె విందాన్ని తనివితీరా చూస్తూ.

''తగిన అంటే.. అందంలోనా ఐశ్వర్యంలోనా అనుకూలతలోనా?'' అంది.

బ్లోడ్రైయింగ్ చేసిన ఆమె హెయిర్‌ను తమకంగా చూస్తూ ''మూడింట్లో'' అన్నాడు.

''ఐసీ'' అని ఏవో కాగితాలకోసం లేచింది. ఏదో డ్రీమర్ సెంటు గుప్పుమంది. మిడ్‌నైట్ బ్లూకలర్ స్కర్టు కింద తెల్లగా కాళ్ళు.

వంగి డెస్క్‌లోంచి ఫామ్స్ తీసికొంటుంటే విశాలమైన బ్యాక్ చూసి గుండె వాల్‌క్లాక్ పెండ్యులంలా ఊగిసలాడింది.

వచ్చి కూర్చుని మ్యారేజ్ కౌన్సిలింగ్ డేటు వివరాలు రూల్సు ప్రింట్ చేసిన కాగితాలు అందించి అన్నీ చెప్పింది. అతడు విని ''థాంక్యూ'' అంటూ లేచాడు ఆమెను తనివితీరా చూసుకొని.

★ ★ ★

పద్మఘోష్ ఎల్‌సీడీ స్క్రీన్ ముందు కూర్చుని ఆమె వివరాలు వ్రాసుకోసాగాడు. పేరు 'మధురిమ' అని చెప్పింది.

అతడు టైపు చేస్తూ ''చాలా అందమైన పేరు'' అన్నాడు కాంప్లిమెంట్‌గా.

''థాంక్స్!'' చెప్పి ఏదో డౌటొచ్చి ''నేను నా పేరుకు తగ్గట్టు ఉన్నానా?'' అంది సిగ్గు ప్రదర్శించి.

''ఆ'' అన్నాడు దీక్షగా కీబోర్డు బటన్స్ నొక్కుతూ.

ఆశించిన స్పందన కరువవ్వడంతో నిరాశగా చూసింది. వ్యానిటీ బ్యాగ్ ఓపెన్ చేసి లిప్‌లైనర్ తీసి పెదాలు తీర్చిదిద్దుకుంది. ప్రైమర్‌తో ముఖం అద్దుకుంది.

రెప్పలపై జలతారు మెరుపులు చూస్తూ ''ఇంత లేటుగా పెళ్ళి చేసుకొంటున్నారేమిటి.. ఏదైనా బరువు బాధ్యతలా?'' ప్రశ్నవేశాడు.

''వ్వాట్ లేటుగానా? అంటే నేనేమయినా ముసలిదాన్నా..నా వయసు చూశారా పాతికే చెప్పాను'' అంది కోపంగా.


''చెప్పారనుకోండి'' అన్నాడు.

ఆ చూపుల వెతుకులాటకి తొట్రుపడి ''ఆ..వుంటే గింటే రెండు ఎక్కువుంటాయేమో ఏం? ఆడాళ్ళకామాత్రం అధికారం లేదా వయసు దాచుకొనే విషయంలో?'' అంది.

''ఉంటుంది మేమ్ తప్పకుండా, కానీ మాది మ్యారేజీ బ్యూరోకదా! మీకు తగిన సంబంధం వెతకాలంటే మీ గురించి పూర్తిగా తెల్సుకుని

## టాటూతో ఫేటు!

**ఒకప్పుడు పచ్చబొట్టు పొడిపించుకుంటే అదో పల్లెటూరి నాటుతనం. కానీ నేడది ప్రపంచవ్యాప్తంగా క్రేజీ ఫ్యాషన్. సినిమా వాళ్లు ఈ పచ్చబొట్ల (టాటూ)కి మరింత పబ్లిసిటీ ఇస్తున్నారు. ముమైత్ ఖాన్ నాభి దగ్గరగా టాటూ వేయించుకుంటే, నయనతార నడుం మడత భాగంలో టాటూతో జనాల్ని 'ఆకర్షిస్తోంది'. తాజాగా గ్లామరస్ హీరోయిన్ పార్వతి మెల్టన్ కూడా టాటూని వేయించుకోవాలని ముంబాయిలోని ఓ స్పెషలిస్టుని సంప్రదించిందట. జనాన్ని ఠక్కున ఆకట్టుకునే స్పాట్‌లో ఆకర్షణీయమైన టాటూని వేయించుకునే ప్రయత్నాల్లో వుందిట ఈ ముద్దుగుమ్మ. ఈ టాటూతో ఫేటు మారుతుందా?**



ఉండాలి. పెళ్ళి తర్వాత మీకూ మీ పార్ట్నర్‌కి తగవులు వస్తే మాకు బ్యాడ్‌నేమ్ వస్తుంది. అందుకే అలా..'' అని మనసులో నవ్వుకుని ఆమె చెప్పిన పాతికకి ఐదు కలుపుకుని రాశాడు.

ఆమె వెళ్ళిపోయాక ఎలాంటి భర్త కావాలో ఆమె నింపిన తమ ఫాం చదివి తలపట్టుకు కూర్చున్నాడు.

★ ★ ★

రాగమాలిక మ్యారేజ్ లింక్స్ మ్యారేజీ కౌన్సిలింగ్ ప్రోగ్రాం చాలా గ్రాండ్‌గా జరుగుతూంది. తగిన జోడీకోసం చూసేవాళ్ళు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

మొత్తం తొమ్మిది జంటలున్నారు. వాళ్ళ పేర్లు, వివరాలు ఆడవాళ్ళవి మగవాళ్ళవి విడిగా రెండు ఛార్టుల్లో గోడలకు అటూ ఇటూ ఫిట్ చేశారు.

బ్యూరో నడిపే భార్యాభర్తలు పద్మఘోష్ రితిక కంప్యూటర్ల వద్ద ఫీడింగ్‌లో ఉన్నారు. ఇద్దరు మేల్, ఇద్దరు ఫిమేల్ హెల్పర్లు హడావుడిగా తిరుగుతున్నారు. వాళ్ళ చేతుల్లో నోట్ ప్యాడ్స్ వున్నాయి. అవసరమైన వివరాలు రాసుకుంటున్నారు.

అల్పాహారాలు తీసుకుంటూ అంతా పరిచయాలు మాటల్లోపడ్డారు. బ్యూరో రూల్సు ప్రకారం తొమ్మిది జంటల్లో ఆడామగా ఒకరితో ఒకరు తప్పనిసరిగా, నిర్మొహమాటంగా మాట్లాడుకోవాలి. అభిప్రాయాలు అభిరుచులు ఇచ్చి పుచ్చుకోవాలి.

కానీ ముఖతా ఒకరికొకరు నచ్చారని, నచ్చలేదని చెప్పటానికి వీల్లేదు. బ్యూరోకి మాత్రమే తెలియజేయాలి.

అదీ ప్రింటెడ్ ఫారాల్లో. ఒక్కొరి పేర్ల వద్ద వాళ్ళు తమకు నచ్చితే 'యస్' అని, లేదంటే 'నో' అని రాసి ఏదో ఒక కామెంట్ కూడా తప్పకుండా రాయాలి.

వాటి ఆధారంగా బ్యూరో ఒకరికొకరు 'యస్' రాసుకున్న జంటలను పిల్చి వాళ్ళు వ్రాసిన కామెంట్సుపై కౌన్సిలింగ్ చేసి అవగాహన, ఇష్టం ఏర్పడిన జంటలకు సంబంధాలు కుదురుస్తుంది. అదీ నియమం.

మనోరంజన్‌కి తొమ్మిదిమందిలో ముగ్గురమ్మాయిలు బాగా నచ్చారు. వాళ్ళు హరిణి, సుప్రియ, పల్లవి. మిగతా అమ్మాయిలు మధురిమ, సుందరి, రాగసుధ, వెంకటలక్ష్మి, జ్ఞానేశ్వరి, పద్మజ సాధారణంగా అన్పించారు.

హరిణి ప్రయివేట్ కంపెనీలో మార్కెటింగ్ అధికారిణిగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఆమె హైటు అతడికి నచ్చింది. గులాబిరేఖ రంగు క్రషడ్ టాప్ కింద గ్రీన్‌యాష్ కలర్ జీనుప్యాంటు, వర్కు చేసిన స్లీక్ శాండిల్స్ ధరించింది. పోనీ టైల్‌లో వుంది.

బిగుతు ప్యాంటులో స్పష్టంగా కనిపిస్తున్న పిరుదుల కొలత కళ్ళతో అంచనావేసి నలభై అంగుళాలు ఉంటుందనుకొన్నాడు. హుషారేసింది. అతడికి థర్టీ ఎయిట్, ట్వంటీ సిక్స్, ఫార్టీ అయితే బాగా నచ్చుతుంది. సరిగ్గా అవే కొలతలు.

వెళ్ళి పరిచయం చేసుకున్నాడు. తెల్లటి వొంటిపై నుండి వచ్చే లావెండర్ స్మెల్‌కి మనసు ఒళ్ళు పులకరించింది. ఆమె మాత్రం అతడు నచ్చనట్టు ముక్తసరిగా మాట్లాడింది. కొంచెం షార్ట్ టెంపర్ అని అనుమానం వచ్చింది.

అతడితో ఫార్మాలిటీగా మాటాడి, వేరే మగాళ్ళతో క్లోజ్‌గా కనిపించేసరికి ఒళ్ళు మండిందతడికి. ఆమెకి 'నో' పెట్టి, అందరితో కలివిడిగా లేదని కామెంట్ రాశాడు.

వెంకటలక్ష్మి తనే వచ్చి అతణ్ణి పలకరించింది. ముక్కలచీర కట్టింది. చామనఛాయ రంగు. కొన్ని నగలు వేసుకుని సింపుల్‌గా కూల్‌గా ఉంది. అతడికి సాసర్‌తో సహా కాఫీ తెచ్చి మర్యాదగా అందించింది.

మాటల్లో ''సన్‌రేజ్ హోమ్‌నీడ్స్ అంటే ఏమేం తయారుచేస్తారు సార్!'' అంటూ ఆసక్తిగా అడిగింది.

''సోలార్‌తో పనిచేసే హోమ్ అప్లయన్సెస్ తయారుచేస్తా'' రంటూ క్లుప్తంగా చెప్పి తప్పుకున్నాడు. ఆమెకూ 'నో' పెట్టి అందంగా లేదని కామెంట్ రాసాడు.

సుప్రియ డార్క్ చుడీదార్‌లో వచ్చి చేయి కలిపింది.

''హాయ్ ఐయామ్ ఎమ్. రంజన్. రీజనల్ మేనేజర్ ఇన్ సన్‌రేజ్ హోమ్‌నీడ్స్ మాన్యుఫేక్చరర్స్, ఎ న్యూ స్టయిల్ ఆఫ్ లివింగ్'' అన్నాడు టాగ్‌తోసహా.


ఆ నాటకీయతకు ఆమె ఫక్కున క్లియోపాత్రాలా నవ్వి ''గ్లాడ్ టూ మీట్ యూ మిస్టర్ రంజనీ..నేను రాగసుధా సూపర్ మార్కెట్ నడుపుతున్నాను'' అంటూ షాపు ఎడ్రసు చెప్పింది.

నవ్వుకి, ముత్యాల పలువరుస తళుకు, మెడకింద నిమ్నోన్నతాల్లోకి జారిన ఒంటి వరుస ముత్యాల గొలుసును డామినేట్ చేసింది ''వ్వావ్! స్వయం ఉపాధి అన్నమాట. ఐ లైక్ యూ'' అంటూ పూలగుత్తిలాంటి చేతిని, నలక నడుంకింద హంసనడకలు కళ్ళార్పకుండా చూస్తూ అందుకున్నాడు.

జల్లుమంది కరస్పర్శ. 'ఎంత నులివెచ్చని ఏమి మృదుత్వం' అనుకున్నాడు చేతిని వదల్లేక వదులుతూ. కాసేపు మాట్లాడేక ''సో!

## అన్నీ గాలివార్తలే!

**ఇటీవల రంభ ఆత్మహత్యా ప్రయత్నం చేసిందనే వార్త చెన్నయ్ సినీ వర్గాల్లో గుప్పుమంది. దీంతో రంభ ఠక్కున స్పందించింది. 'నేనేదో కాస్త నలతగా వుండి హాస్పిటల్లో జాయినైతే దాన్ని ఆత్మహత్యా ప్రయత్నంగా సృష్టించేసారు కొంతమంది. నేనెందుకు అలా చేస్తాను? నాకింకా తమిళనాట మంచి ఆదరణ వుంది. మంచి ఆఫర్లన్నిటినీ అంగీకరించి నటిస్తూనే వున్నాను' అని చెప్పింది. 'ప్రస్తుతం సింగిల్‌గా ఎంతో బావుంది, పెళ్ళి గురించిన ఆలోచన అందుకే కలగడం లేదు' అని కూడా చెబుతోంది రంభ.**



మీట్ ఎగైన్'' అని మరొకరితో మాటలకు వెళ్ళిపోయింది.

డీలాపడి, బరువైన నడకలు చూసి పెదాలు చప్పరించాడు 'వాటె ఫిగర్ యార్!' అనుకొన్నాడు మనసులో. ఆమెకు 'యస్' పెట్టి మనసు, మనిషి రెండూ అందంగా ఉన్న అమ్మాయి అని కామెంట్ రాసాడు.

రాగసుధ అస్సలు బాలేదు. కానీ కోటీశ్వరుల గారాల పుత్రిక. ఫారిన్ కారులో మందీమార్బలంతో వచ్చింది. నిత్యం సెల్యులోజ్ కర్చీఫ్‌తో మొహాన్ని ప్యాంపర్ చేసుకుంటూ అందంగా కనిపించటానికి ప్రయత్నం చేస్తుంది. పలకరిస్తే బానే మాట్లాడుతుంది. ఆమెకు 'యస్' పెట్టి, మంచి అమ్మాయి అని రాశాడు.

పల్లవి వద్దకు తనే వెళ్ళి పరిచయం చేసుకుని సమోసా ప్లేట్‌లో టమాటో సాస్ పిండి అందించాడు. ''థాంక్యూ'' అంది. సరిగమలు వినిపిస్తున్న కోకిల స్వరంతో.

తల్లో మల్లెపూలు సంపెంగల వాసన గుప్పుమంది. నీలిమబ్బు రంగుచీర అలవోగ్గా కట్టింది. గుండ్రటి బొడ్డు దిగాంతాల్లోంచి ఉదయించే సూరీళ్ళా తొంగి చూస్తోంది. శంఖం లాంటి భుజాలు నియాన్ లైట్ల కాంతిలో ధగధగ మెరిసిపోతున్నాయి.

మత్తెక్కించే ఏదో సెంటు బాడీస్ప్రేతో సంగమించి మైమరపు కలిగిస్తుంది. థ్రెడ్ కట్ చేసిన కనుబొమలు సంపెంగ నాసిక, కెంజాయి రంగు మృదుమధుర పెదాల వికసింపు చూసి ''అచ్చం తెలుగింటి విరబోణిలా వున్నారు'' అన్నాడు కాంప్లిమెంట్‌గా.

''థాంక్సండీ! మీరు కూడా చాలా హుందాగా ఉన్నారు'' అంది. మనసు దూదిపింజలా తేలిపోయింది.

మాటల్లో చివరిగా, ''మా డాడీ పెద్ద బిజినెస్ మాగ్నెట్. నేను కాలక్షేపంగా మ్యారేజీ బ్యూరోకి వివరాలు ఇచ్చి, కౌన్సిలింగ్‌కి వచ్చాను. నిజానికి ఇప్పట్లో పెళ్ళి నాకిష్టంలేదు. నేను మెచ్చే మగాడు దొరికితే మాత్రం తప్పక చేసుకుంటాను'' అంది.

ఖజురహో శిల్పంలాంటి నిలువెత్తు ఆమె అందాల్ని అబ్బురపాటుగా చూస్తూ, ఈమె తప్పక నాకు 'యస్' పెడుతుంది అనుకున్నాడు. ఆమెకు 'యస్' పెట్టి, ఈమెను చేసుకోబోయేవాడు చాలా అదృష్టవంతుడు అని కామెంట్ రాశాడు.

మధురిమతో మాట్లాడేడు. వాళ్ళను చూసిన మీదట మనసు చలించలేదు పెద్దగా. 'నో' పెట్టి, 'ఓవర్ మేకప్' అని రాశాడు... ఇంకా, సుందరి, జ్ఞానేశ్వరి, పద్మజల్ని చూసీ చూడనట్టు ఊరుకున్నా రూల్సుప్రకారం తప్పదు కాబట్టి మాట్లాడి, అందరికీ 'నో' పెట్టి, తోచిన కామెంట్స్ రాసి పడేశాడు.

జంటలు, కొందరు క్యాజువల్‌గా, కొందరు ఇష్టంగా కొందరు బిడియంగా.. రకరకాలుగా మాట్లాడుకున్నాక, ఆఖరున తమవద్ద నింపిన పత్రాలను నిర్వాహకులకు అందజేసాక కార్యక్రమం ముగిసింది.

★ ★ ★

ఆ రూంలో పద్మఘోష్, రితిక కూర్చున్నారు. మ్యారేజ్ రీకౌన్సిలింగ్ వాళ్ళక్కడే చేస్తారు. ఎదురుగా మనోరంజన్, మధురిమ ఉన్నారు.

''మొన్న కౌన్సిలింగ్‌లో పాల్గొన్న తొమ్మిది జంటల్లో ఐదు జంటలకు పెళ్ళిళ్లు సెటిల్ చేసేశాము వాళ్ళు హరిణి-లక్ష్మీప్రసాద్, సుప్రియ-నారాయణమూర్తి, సుందరి-కౌశిక్, వెంకటలక్ష్మి-దీపక్, జ్ఞానేశ్వరి-గౌరీశంకర్. మిగిలినవారిలో మీ ఇద్దరికీ తప్ప ఎవరికీ పెళ్ళి తొందర లేదు! ఎందుకంటే...

మనోరంజన్‌కి వెంకటలక్ష్మి మాత్రమే 'యస్' పెట్టింది. మధురిమకు దీపక్ ఒక్కడే 'యస్' అన్నాడు. మీరు వాళ్ళకి 'యస్' పెట్టకపోవటంతో, మీకు వాళ్ళతో పెళ్ళయే ఛాన్సు మిస్సయి - వాళ్ళిద్దరికీ పెళ్ళయిపోయింది...''

పద్మఘోష్ చెప్తుంటే ఇద్దరి మొహాల్లో బూడిద రంగు అలుముకుంది. తాము ఎక్కడ ఉన్నామో అర్థమయి సిగ్గుపడ్డారు.

ఘోష్ తన ముందు ఎల్‌సీడీ స్క్రీన్‌ని వాళ్ళవైపునకు తిప్పి, ''మీవి ఐదేళ్ళ క్రితంవి, ఇప్పటివి ఫోటోలు 'మీరే చూడండి స్కాన్ చేసి చూపిస్తున్నాం'' అని కొన్ని ఫోటోల్ని మార్చి చూపించాడు.

ఇద్దరూ చిత్తరువుల్లా అయిపోయారు. వయసు మార్పుకొట్టొచ్చినట్టు తెలుస్తుంది.

''ఇహ! మీపై కామెంట్స్ కూడా. అందం తక్కువ అలంకారాలెక్కువ అన్నట్టుగా వచ్చాయి. ఇలాంటి కేసులు చాలా వస్తున్నాయి. మగాళ్ళు, బయట అందమైన ఆడవాళ్ళని చూసి మనసు పారేసుకుని అలాంటమ్మాయే కావాలని వచ్చిన సంబంధాన్నల్లా తిప్పికొడుతుంటారు. ఆడాళ్ళు, భర్త అలా ఉండాలి ఇలా ఉండాలి అని గొప్పగా ఊహించుకొని మంచి మొగుళ్ళని చేజార్చుకుంటున్నారు.

మంచి భాగస్వామిని ఆశించడం తప్పుకాదు. మన అర్హత బేరీజు వేసుకోవాలి. ఎందుకంటే ఎదుటివాళ్ళు కూడా అదే ఆశిస్తారు కదా! భాగస్వామిలో అందం, ఐశ్వర్యం కంటే ప్రేమించే గుణం చూడాలి. 'ప్రేమ' అనే భావన ఒక్కటే దంపతుల్ని కడదాకా కలిపి ఉంచుతుందని గ్రహించండి. మీ అభిప్రాయాల్లో మార్పు రానంతవరకూ మీకు పెళ్ళికాదు. ఒకవేళ అయినా, భార్యాభర్తల బంధంలో ప్రేమ విలువ తెల్సుకోనంత వరకూ, భాగస్వామితో తృప్తిగా జీవించలేరు''

ఇద్దరూ తలదించుకున్నారు.

వాళ్ళను గమనిస్తూ ''చివరకు ఒక్కటే మార్గం తోస్తుంది?'' అన్నాడు.

ఆత్రంగా చూశారు... ఇద్దరి కళ్ళల్లో ఏదో ఆశ మిణుక్కుమంటోంది. తామనుకొన్నదే నిజం కావాలని తపించారు.

వాళ్ళ ఆశల్ని నిజం చేస్తూ ''మీరిద్దరూ ఒకింటివాళ్ళవటమే దీనికి పరిష్కారం. మా పరిశీలనలో మీరు మంచిజంట అని తేలింది!'' అన్నాడు ఘోష్ నవ్వుతూ. రితిక ఆసక్తిగా చూస్తుంది వాళ్ళెలా స్పందిస్తారోనని!

గోడపై మనోరంజన్ మొదట చూసిన యాడ్ దర్శనమిస్తోంది. మనోరంజన్, మధురిమ ఘోష్ మాటలు విని తేరుకొన్న మనసులతో ఒకరినొకరు ఆత్మీయంగా చూసుకొని నవ్వుకున్నారు.

★ ★ ★

''ఏంటి? అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు?'' అన్నాడు మనోరంజన్ ఆమె ముంగురులు సవరిస్తూ.

''మన మ్యారేజ్ కౌన్సిలింగ్ గుర్తొచ్చింది'' అంది నవ్వేస్తూ.

విప్పారిన ముఖంతో ''ఆ బ్యూరోకి ఆ జంటకు మనం జీవితాంతం ఋణపడివుంటాం. మన జీవితాల్లో వసంతం తెచ్చినందుకు'' అన్నాడు తెరిచిన అద్దాల కిటికీలోంచి వీస్తున్న మంచుగాలికి విరుగుడుగా మధురిమ నులివెచ్చని అధరాలు అందుకొంటూ.

☆

